కాంగ్రెస్ ప్రభంజనంలో బీఆర్ఎస్ ఖతం



మహబూబాబాద్: మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్, పక్కన మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న మురళీనాయక్

- ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్, ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభంజనంలో బీఆర్ఎస్ పార్టీ పని ఖతం అవుతుందని ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాతబజారులో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అబద్ధాల కోరు కేసీఆర్ సర్కారును ప్రజలు గద్దెదించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్, కేటీఆర్ ఓటమి ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. 85 సీట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, నవంబరు 30వ తేదీన ప్రజలు పండుగ వాతావరణంలో జాతరలా వెళ్లి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు డబ్బులు బస్తా సంచులతో ఓటర్ల చుట్టూ నక్కలు, తోడేళ్లలా తిరుగుతున్నారని తెలిపారు. ఆ డబ్బులన్నీ కూడా ప్రజలవేనని, ఓటర్లు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ భూక్య ఉమా, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధిరెడ్డి, నాయకులు మోహన్ లాల్, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్, శ్రావణ్, కుమార్, నవీన్, శ్రావణ్, గిరిధర్ గుప్తా, భాస్కర్, రాజు, రవి, పద్మ, గుట్టయ్య, శ్రీను, మనోహర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

మండలంలోని వీఎస్ లక్ష్మీపురం, సింగారం ఉమ్మడి గ్రామాల ఎంపీటీసీ సభ్యుడు తోట యాకాంబ్రం శుక్రవారం మురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పిట్టల జోగయ్య, ఇస్లావత్ నర్సింహ, దర్శనం యాకయ్య, ఎదునూరి యాకయ్య, సైదులు, నర్సయ్య, రామ్మూర్తి, మహేష్, పరమేష్, యకయ్యా, కందిపటి యకాయ్య, శ్రీను, బొందయ్య చేరారు.

కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

మహబూబాబాద్ అర్బన్: బీఆర్ఎస్‌ను గద్దె దించి కాంగ్రెస్‌ను గెలిపిద్దామని కర్ణాటక రాష్ట్ర మంత్రి శివ శంకర్ రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపుసపల్లి 1వ వార్డులో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మురళీనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, భూక్యా ఉమా, ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీకి అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కంబాలపల్లి, సండ్రాలగూడెం, మొట్లతండా గ్రామాల్లో శుక్రవారం హుస్సేన్ నాయక్ ప్రచారం నిర్వహించాడు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రపంచ దేశాల్లో గొప్ప పేరు వచ్చిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. తాను స్థానికుడని ఈసారి ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్ నాయుడు, నాయకులు సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిద్ధార్థరెడ్డి, రాందాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: ప్రచారంలో మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

హుస్సేన్ నాయక్‌ను ఆశీర్వదించండి

నెల్లికుదురు: హుస్సేన్ నాయక్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన సతీమణి జాటోతు జమున ఓటర్లను కోరారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చందు రాజు, మధన్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలి

గార్ల: ఇల్లందు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్ గెలుపు కోరుతూ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న శుక్రవారం గార్ల మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గెలిపిసే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల నాయకులు పాల్గొన్నారు.

సింహం గుర్తుకు ఓటేసి గెలిపించండి

గార్ల: ఇల్లెందు కాంగ్రెస్ టికెట్ ఆశించగా, టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగానని తన గుర్తు సింహం గుర్తుకు ఓటేసి గెలిపించాలని చీమల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం సేరిపురం పంచాయతీలో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించాడు.

ఓటు వజ్రాయుధం లాంటిది

మహబూబాబాద్ అర్బన్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని టౌన్ ఎస్సై విజయ్ రామ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులచే ఓటు అవగాహనా ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ రీనాగోపి, కృష్ణ, రజిత మాధవ్, ప్రిన్సిపాల్ కమ్మగాని కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

దంతాలపల్లి: మండలకేంద్రంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఓట్ల హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించి పోలింగ్ సమయంలో తీసుకోవల్సిన చర్యలు గురించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీలు, ఆశాలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

'ఓటు నిజాయితీగా వేస్తామని హామీ ఇవ్వండి'

కేసముద్రం: ఎన్నికల్లో నిజాయితీగా ఓటు వేస్తామని అమ్మా.. నాన్న మీరు మాకు హామీ ఇవ్వాలంటూ విద్యార్థులచే శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలంటూ తల్లిదండ్రుల నుంచి సంతకంతో కూడిన హామీ పత్రాన్ని విద్యార్థులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీనివాస్, వెంకన్న, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, మదన్మోహన్, యాదగిరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

గంగారం: పేదల సంక్షేమమే ఇందిరమ్మపాలన లక్ష్యమని, అవినీతితో కూరుకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో చరమగీతం పాడాలని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గంగారం మండలంలోని పుట్టలభూపతి, పందెం, కోడిశలమిట్ట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఆకాంక్షను ఆనాడు ప్రజల బలిదానాలకు చలించిన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ అందించారని, అందించిన తెలంగాణలో ఒక కుటుంబానికి సంబంధించిన వాళ్లే లబ్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ బానోత్ మోహన్‌లాల్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, విజయ రూప్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతక్క గెలుపు ఖాయం

గోవిందరావుపేట: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క గెలుపు ఖాయం అయ్యిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. మండల కేంద్రం చల్వాయిలోని పార్టీ కార్యాలయంలో పెద్దపురం మొగిళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా సుధాకర్ హాజరై మాట్లాడుతూ.. సీతక్కని లక్ష్యంగా చేసుకొని నయా నయీం గ్యాంగును ములుగులో దింపినట్లు ఆరోపించారు.

ములుగు రూరల్: మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బీజేపీ యూత్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి యూత్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ కండువాలు కప్పి ఆహ్వానించారు.



గంగారం: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

మంగపేట: సీతక్క గెలుపుకోసం ఆమె కోడలు కుసుమాంజలి సూర్య మండలంలోని దోమెడ, చింతకుంట, నిమ్మగూడెం, చీపురుదుబ్బ, రమణక్కపేటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, జిల్లా నాయకురాలు రేగ కల్యాణి పాల్గొన్నారు.

కొత్తగూడ: ఏజెన్సీ గ్రామాల్లో ధరణి పేరుతో రద్దు చేసిన పట్టాలను పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. మండలంలోని గుండం, మొండ్రాయిగూడెం, ఎంచగూడెం, సాదిరెడ్డిపల్లి, కోనాపూర్, పొగుళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, నాయకులు నారాయణరెడ్డి, కర్ర జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏటూరునాగారం: కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో నాయకులతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు.

ఆర్పీ జహీరా సస్పెన్షన్

మహబూబాబాద్: ఎన్నికల ప్రచారంలో ఆర్పీ జహీరా పాల్గొన్నదని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్పీని సస్పెండ్ చేయాలని కలెక్టర్ శశాంక ఆదేశాలు జారీ చేశారని మెప్మా డీఎంసీ విజయ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అజహర్

ఖానాపురం: మండల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మహ్మద్ అజహర్‌ను నియమించినట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల పూజలు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలోఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. స్వామివారికి అభిషేకాలు, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పబ్బ శివదీప్తి, గట్టు మహేష్‌బాబు, జీను అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీరాంఈశ్వరయ్య, కమలాకర్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, వేణు, రాజు, కార్తీక్, బాబురావు, వెంకటరాజ్యం, సత్తెమ్మ, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్



నెల్లికుదురు: మీట్యతండాలో ప్రచారంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

నెల్లికుదురు: అసెంబ్లీ ఎన్నికలు జరగక ముందే వసూళ్లకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ ఆరోపించాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కాచికల్, ఎర్రబెల్లిగూడెం, మేచరాజుపల్లి, నైనాల, రాజులకొత్తపల్లి, సీతారాపురం, ఆలేరు, ఇనుగుర్తి మండలం చిన్ననాగారం, చిన్నముప్పారంతోపాటు వివిధ గ్రామాలల్లో శుక్రవారం శంకర్ నాయక్ ప్రచారం నిర్వహించాడు. ఈసందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మురళీనాయక్ గెలుస్తున్నాడని గడి దొరలు, వ్యాపార వర్గాలు డబ్బులు పెట్టుబడి పెట్టాలని తమ అనుచరులను రాయభారంగా పంపుతున్నట్లు ఆరోపించాడు. తండాలను గ్రామ పంచాయితీలు చేసిన ఘనత కేసీఆర్‌ది కాదా అని అన్నారు. అమలుకు నోచుకోని హామీలతో నక్క వినయాలు ప్రదర్శిస్తు ఓట్లు అడుగుతున్నారని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను విమర్శించారు. అభివృద్ధికి మారుపేరైన బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ గెలుపుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బాలాజీనాయక్, తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు: చిన్ననాగారంలో ర్యాలీతో వెళ్తున్న శంకర్‌నాయక్

ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తా..

- ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ రూరల్: బతుకమ్మను ఎత్తుకున్న రెడ్యానాయక్

మరిపెడ రూరల్: ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని, మరోసారి చివరి అవకాశం ఇవ్వాలని డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మరిపెడ మండలం తానంచర్ల, గుండెపుడి, బుర్హాన్‌పురం, ఆనెపురం రెవెన్యూ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మహిళ, డప్పు కళాకారులతో ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు రెడ్యానాయక్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం తాగు, సాగు నీరు ఇవ్వలేని దుస్థితి కాంగ్రెస్ పాలనలో చోటు చేసుకుందన్నారు. ఎక్కడో సూర్యాపేట నుంచి వల వచ్చిన రాంచంద్రు నాయక్‌కు ఇక్కడ టికెట్ ఇవ్వడం ఏమిటని ఎమ్మెల్యే ప్రశ్నించాడు. నాది పక్కా లోకల్ ఎనీ టైం అందుబాటులో ఉంటు ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. చివరి అవకాశం ఇచ్చి సేవచేసే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్‌నాయక్, మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మచ్చ వెంకటనర్సు, మాజీ జెడ్పీటీసీ బాల్ని మాణిక్యం, వెంకట్ రెడ్డి, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

మరిపెడ: ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ ను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మరిపెడ రూరల్: మూలమర్రి తండాలో ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ బయ్యబిక్షం, మీరాహుస్సేన్, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంట్ల మహిపాల్‌రెడ్డి, ఉప్పలయ్య, వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గురువారం కాంగ్రెస్.. శుక్రవారం బీఆర్ఎస్‌లోకి..

డోర్నకల్: బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేస్తూ పార్టీ మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ ఆరోపించారు. మండలంలోని గొల్లచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, వార్డు సభ్యులు శ్రీనివాస్‌తో పాటు కిన్నెర వీరన్న, గూడూరు బిక్షం గురువారం రాత్రి కాంగ్రెస్ చేరి శుక్రవారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గొల్లచర్ల సర్పంచ్ చేరెడ్డి సమ్మిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బిక్షంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ కవిత సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..



కురవి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు వద్దుల మహేందర్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేసి ఎంపీ మాలోత్ కవిత సమక్షంలో శుక్రవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరాడు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి, తోటలాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, ముండ్ల రమేష్, నూతక్కి నర్సింహరావు, బాదావత్ రాజునాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

దంతాలపల్లి: బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాట్యానాయక్ శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు.

డోర్నకల్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డోర్నకల్ మాజీ సర్పంచ్ మాదా లావణ్యశ్రీనివాస్, గొల్లచర్లకు చెందిన మాజీ ఎంపీపీ మేకపోతుల రమ్యశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గందసిరి ఉపేందర్, డోర్నకల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు పాకా శ్రీనివాస్, భద్రునాయక్, కాలా సుశీల్‌కుమార్‌జైన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మద్యం పట్టివేత

డోర్నకల్: మండలంలోని అందనాలపాడు శివారు కొత్త తండాలో బెల్టుషాపుపై దాడులు నిర్వహించి, రూ.5వేల మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని, షాపు నిర్వాహకుడు దారావత్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఝాన్సీ శుక్రవారం తెలిపారు.

పూర్తయిన హోం ఓటింగ్ ప్రక్రియ

నెల్లికుదురు: ఇంట్లో నుంచి బయటకు రాని, నడవలేని 80 నుంచి 85ఏళ్ల వృద్ధులకు బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం ముగిసిందని మండల ఎన్నికల అధికారి తహసీల్దార్ రాజు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలల్లో 129 ఓట్లకు 125 పోలైనట్లు తెలిపారు.

విద్యార్థులకు బుక్స్ అందజేత

కేసముద్రం: మండలంలోని పెనుగొండ జెడ్పీహైస్కూల్‌లో స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం హుస్సేన్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీధర్, కోశాధికారి ఆకుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి క్రిష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి మహోత్సవం



మహబూబాబాద్ రూరల్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల జయంతి మహోత్సవం పూజ కార్యక్రమాలు జిల్లా కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరు వీర బ్రహ్మేంద్రస్వాముల వారి దేవాలయంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు.

మైకుల మోత



డోర్నకల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వీధుల్లో మైకుల మోత స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తుంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమకు ఓటేయాలని కోరుతూ ప్రచారం వాహనాలను ఏర్పాటు చేసి వాటికి మైకులు డీజేలను అమర్చారు. మైకులతో ప్రచార వాహనాలు నిత్యం వీధుల్లో తిరుగుతుండడం, అప్పుడప్పుడు అభ్యర్థుల రోడ్ షోలు, డీజేల శబ్దాలతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బీఆర్ఎస్ ఓడితేనే ఉద్యోగాలు



కురవి/డోర్నకల్: ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగ జేఏసీ నాయకుడు ప్రొఫెసర్ రియాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు సీరోలు మండలం కొత్తూరు (సీ) గ్రామానికి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్ర చేరుకుంది. ఈసందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన తర్వాత ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగ యువతీ, యువకులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పోతేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు ఇంద్రనాయక్, మహేష్, అభినవ్, చందర్, యుగేందర్, కాంగ్రెస్ నాయకులు సుమేర్‌చంద్‌జైన్, శీలం శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.